www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 10 మార్చి 2024

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

బాధిత కుటుంబానికి సాయం అభినందనీయం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ఆర్థిక సాయం అందిస్తున్న డిఎంహెచ్ఒ

అంత చిన్న వ్యాధితో బాధపడుతున్న బాధితునికి దాతలు సాయం అందించడం అభినందనీయమని డిఎంహెచ్ఒ ఎం.దుర్గారావు దొర అన్నారు. సఖినేటిపల్లి మండలం అంతర్వేది కి చెందిన తూము పాండురంగ, కాశి అన్నపూర్ణ ల కుమారుడు హోసన్నా పుట్టుక నుంచి ఎదుగుదల లేక, శారీరక మానసిక సమస్యతో సతమతమవుతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో రావడం జరిగింది. ఈ విషయం తెలిసి జిల్లా పరిషత్లో సూపరింటెండెంట్గా పని చేసి రిటైర్ అయిన డివి.సత్యనారాయణ మూర్తి స్పందించి రూ.10 వేలు సాయాన్ని డిఎం హెచ్ఒ దుర్గారావు దొర చేతులు మీదుగా శనివారం బాధితుని తల్లిదండ్రులకు అందజేశారు.

ప్రమాదకరంగా వంతెనలు

- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-మండపేట

పట్టణాలను, గ్రామాలను అనుసంధానం చేసే వంతెనలు, కల్వర్టులు ప్రమాదాలకు నిలయంగా మారడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నిత్యం ప్రజలు భయం భయంగా ఈ వంతెనలపై ప్రయాణాలు సాగిస్తున్నామని స్థానికులు, ప్రయాణికులు చెబుతున్నారు. మండలంలోని కొన్ని వంతెనలు శిథిలావస్థకు చేరుకోగా మరి కొన్నింటికి రక్షణ గోడలు లేకపోవడంతో ఈ వంతెనలపై ప్రయాణం ఎలా సాగించాలంటూ ప్రయాణికులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. వంతెనలు, కల్వర్టులు నిర్మించాలని ప్రతిపాదనలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి తప్ప ఆచరణలో మాత్రం కానరావడం లేదని ప్రజలు అంటున్నారు. మండలంలోని వెలతోడు గ్రామం చెంతనే తుల్యభాగ మేజర్ డ్రెయిన్పై ఉన్న రెండు వంతెనలు రక్షణ కవచాలు వంగిపోగా ఒక దాత రెండవ వంతెనకు రెయిలింగ్ వేయించారు. అయితే మరో వంతెన పరిస్థితి అలాగే ఉంది దీంతో స్థానికులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం వచ్చినపుడు వర్షపు నీరు వంతెనలపైన నిలిచిపోతుందని ఏది కాలువ ఏది వంతెన అనేది తెలియడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఈ వంతెనలపై పలు ప్రమాదాలు చోటు చేసుకున్నా అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని కార్మికులు,

ప్రమాదాలకు నిలయంగా మారిన తాపేశ్వరం కాలినడక వంతెన

ప్రమాదాలను తలపిస్తున్న వెలగతోడు వంతెన

రక్షణ గోడలులేని తాపేశ్వరం వంతెన

రైతులు అంటున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ వంతెనల మీదుగా మెర్నిపాడు, జేగురుపాడు, కడియం గ్రామాల్లో ఉన్న కర్మాగారాలకు ఈమార్గం అనువుగా ఉండడంతో కార్మికులు పగలు, రాత్రి వేళల్లో వారి విధులు నిర్వహించేందుకు వెళ్లి వస్తుంటారు.

తాపేశ్వరం గ్రామంలోని అంబేద్కర్ నగరంలోని పంటకాలువపై రెండు వంతెనలు ఉండగా అందులో ఒకదానికి రక్షణ గోడలు, మరొక వంతెన శిథిలమవడంతో స్థానిక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. తరచు ప్రజలు ప్రమాదాలకు గురిఅవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మారేడుబాక రోడ్డులోని పంట కాలువపై ఉన్న వంతెనకు రక్షణ గోడలు లేకపోవడంతో ఈ ప్రాంత ప్రజల పాలిట శాపంగా మారింది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపించాం

వీటి విషయంపై నీటిపారుదల, డ్రయినేజీ శాఖల జెఇలు అజీజ్, సందీప్లను వివరణకోరగా నీటి కాలువలపై పాడైన వంతెనలకు సంబంధించి ఇప్పటికే ప్రతిపాదనలు పంపించామన్నారు. డ్రయిన్లపై పాడైన రెయిలింగ్ వంతెనలకు సంబంధించి పరిశీలించి ఎస్టిమేట్ వేస్తామన్నారు.

ఏళ్లు గడుస్తున్నా పరిస్థితి మారలేదు

ఏళ్లు గడుస్తున్నా వంతెనల పరిస్థితి మారకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నాము. అనేకమార్లు అధికారులకు పిర్యాదు చేసిన ఫలితం శూన్యం. ఈ వంతెనల మీద ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నాము. అధికారులు, ప్రజాప్రతినిధులు తరచు ఈ వంతెనల మీదుగా ప్రయాణిస్తున్నా వారు పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

-పిండి కాళిదాసు, భవననిర్మాణకార్మికుడు, వెలగతోడు

వంతెనకు రక్షణ గోడలు నిర్మించాలి

గత ఎనిమిది సంవత్సరాల క్రితం వంతెన రక్షణ గోడలు కూలిపోయాయి. నేటికీ పాలకులు, అధికారులు పట్టించుకోలేదు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నాము. అంతేకాకుండా వాహనాలు కాలనీలోకి రావడంలేదు. అధికారులు తక్షణ చర్యలు చేపట్టి వంతెనకు రక్షణ గోడలు నిర్మించేందుకు చర్యలు చేపట్టాలి.

-గోసాల సుజాత, మాజీ ఎంపిపి, తాపేశ్వరం

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్

ప్రజాశక్తి-అమలాపురం

సమాన పనికి సమాన వేతనం, ఇఎస్ఐ, పిఎఫ్ కార్మికులు అందరికీ అమలు చేయాలని జిల్లా గ్రామ పంచాయతీ కాంట్రాక్టు వర్కర్స్ జిల్లా సమావేశంలో కార్మికులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా గ్రామపంచాయతీ కాంట్రాక్ట్ వర్కర్స్ జిల్లా విస్తత సమావేశం అమలాపురం యుటిఎఫ్ ఎంప్లాయిస్ హోమ్ నందు శనివారం నిర్వహించారు.ఈ సమావేశానికి జి.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దాకే జార్జి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఓపక్కన నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగినప్పటికీ జీతాలు మాత్రం పెరగడం లేదన్నారు. గత ప్రభుత్వం జిఒ నెంబర్ 57 ప్రకారం 50శాతం జీతాలు ఇవ్వాలని నిబంధన ఉన్నప్పటికీ గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ ప్రకారం 30 శాతం జీతాలు చెల్లిస్తున్నారని చాలా దారుణం అని అన్నారు. తక్షణమే రద్దు చేసిన జిఒ నెంబరు 57 ప్రకారంగా 50 శాతం జీతాలు పెంచాలని సమావేశంలో డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం, ఇఎస్ఐ, పిఎఫ్ కార్మికులు అందరికీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కన్వీనర్ దాకే జార్జి

నూతన కమిటీ ఎన్నిక

ఈ కార్యక్రమంలో నూతన జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది. జిల్లా కన్వీనర్ దాకే జార్జి, కో కన్వీనర్ గంటా రామకృష్ణ, జి.సత్యనారాయణ, బి భీమారావు, పి వేమలరావులను కమిటీ ఏకగ్రీవం ఎన్నుకోవడం జరిగింది. సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి జి దుర్గాప్రసాద్ ముఖ్య అతిదిగా హాజరయ్యి మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా ఉద్యమం ద్వారా హక్కుల సాధించుకోవాలని పిలుపునిచ్చా రు. గ్రామపంచాయతీ కార్మికులకు సిఐటియూ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు సోదర సంఘంగా పాల్గొని ప్రభుత్వ విధానాలు కార్మికులపై పడుతున్న ప్రభావం వివరించారు. సిఐటియు కొత్తపేట మండల నాయకులు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

ప్రజాశక్తి-మామిడికుదురు

రాష్ట్రాభివృద్ధి సిఎం జగన్తోనే సాధ్యమని ఎంపీ చింతా అనురాధ, రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు అన్నారు. మగటపల్లిలో సుమారు రూ.1.75 కోట్లతో పలు అభివద్ధి కార్యక్రమాలు, రైతు భరోసా కేంద్ర భవనం, నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం, సిసి రహదారులు అభివద్ధి పనులను ఆయన శనివారం సర్పంచ్ సూరిశెట్టి లక్ష్మీ చంటి బాబు ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అభివద్ధిని, సంక్షేమాన్ని చూసి ప్రజలంతా వైసిపికి మరోసారి అండగా నిలవాలని, దాని ద్వారా రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి

మగటపల్లిలో రోడ్డు ప్రారంభిసున్న ఎంపీ, ఎంఎల్ఎ, సర్పంచ్

కుసుమ వనజకుమారి, శ్రీధర్, జెడ్పిటిసి సభ్యుడు కె.అంజిబాబు, రాజోలు ఎఎంసి ఛైర్మన్ గుబ్బల రోజామణి, మామిడికుదురు పిఎసిఎస్ ఛైర్పర్సన్ కటకం శెట్టి ఆదిత్య, ఈదరాడ పిఎసిఎస్ ఛైర్పర్సన్ బొలిశెట్టి భగవాన్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సూరి సెట్టి బాబి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

సిఎం జగన్ పాల నలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయనివైసిపి నియోజకవర్గ పరిశీలకులు చింతల పూడి శ్రీనివాసరాజు అన్నారు. గడపగడపకూ వైసిపి కార్యక్ర మంలో జగన్నాయకులు పాలెం, వేగాయమ్మ పేట గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఓటర్లు సంక్షేమ పథకాలను పరిశీలించుకోవాలని మీకు మేలు చేసే ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకోవాలన్నారు. లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి అంబటి భవాని పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న పథకాల కరపత్రాలను గ్రామస్తులకు అందజేశారు. కార్యక్రమంలో ఎపి ఐడిసి డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, గ్రామ సర్పంచ్ అనిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పథకాలు వివరిస్తున్న శ్రీనివాసరాజు

ఇంటర్ పరీక్షకు 60 మంది గైర్హాజరు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మాథ్స్, హిస్టరీ మరియు జివాలజి పరీక్షకు 60 మంది గైర్హాజరయ్యారని పరీక్షల కస్టోడియన్ అధికారి డి .విజయ కుమార్ శనివారం తెలిపారు. మండలంలోని మూడు పరీక్షా కేంద్రాలైన డా.ఎంజిఆర్ కళాశాల్లో 332 మందికి 306 మంది హాజరు కాగా 26 మంది, తార కళాశాల్లో 175 మందికి 157 మంది హాజరు కాగా 18 మంది, గురుకుల పాఠశాలలో 220మందికి గాను 204 మంది హాజరు కాగా 16 మంది గైర్హాజరయ్యారు. వెరసి 60 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.

నేడు వలసలతిప్పలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

స్త్రీ సంబంధిత వ్యాధులతో భాదపడే మహిళల కొరకు ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ముమ్మిడివరం మంజీరా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వాహకురాలు స్త్రీ వ్యాధి నిపుణురాలు డాక్టర్ మంజీరా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో కమిని పంచాయతీలో వలసలతిప్పలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వైద్య శిబిరం నిర్వహిస్తారన్నారు. ఈ శిబిరంలో మహిళలకు సంబంధించిన అండాశయ, గర్భాశయ, రుతుస్రావం, మూత్రాశయ మరియు దీర్ఘకాల సమస్యలతో బాధపడే వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. ఈ శిబిరాన్ని వలసలతిప్ప, శేరి లంక, సలాదివారిపాలెం, పొట్టి లంక మరియు కొత్త లంక గ్రామాలకు చెందిన మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవాలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో శనివారం పౌష్టికాహారం పక్షోత్సవాలు నిర్వహించారు. పోషణ పక్వాడ్ పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని రామచంద్రపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి వరాహ లక్ష్మీ చేతుల మీదుగా ప్రారంభించారు. అదేవిధంగా కె.గంగవరం మండలంలోని ఈ కార్యక్రమం ఈ సందర్భంగా కార్యక్రమం ఉద్దేశాలను మహిళలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, అంగన్వాడీ వర్కర్స్ అంగన్వాడీ సెంటర్లలో తల్లులు, గర్భిణులు బాలింతలు, పాల్గొన్నారు

చొప్పెల్లలో మాట్లాడుతున్న వైద్యాధికారి సువర్చల

రామచంద్రపురంలో ప్రదర్శన నిర్వహిస్తున్న అంగన్వాడీలు

రక్తహీనత, ఎంసిపి కార్డులపై అవగాహన

ఆలమూరు గర్భిణులకు, బాలింతలకు కిశోర బాలికలకు రక్తహీనత, ఎంసిపి కార్డులపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని కొత్తపేట ప్రాజెక్ట్ సిడిపిఒ పి.శారద, పిహెచ్సిహెల్త్ ఆఫీసర్ డాక్టర్ సువర్చల దేవి అన్నారు. మండలంలోని చొప్పెల్ల పిహెచ్సి నందు గర్భిణులకు, బాలింతలకు పోషణ పక్వాడ్పై కిశోర బాలికలకు రక్తహీనత, ఎంసిపి కార్డులపై వారు ప్రత్యేక అవగాహనా సదస్సు శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ వై.అరుంధతి, హెచ్వి.రూత్, అంగన్వాడీలు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

బాల బాలాజీ స్వామికి రూ.2.35 లక్షల ఆదాయం

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లి బాలబాలాజీ స్వామి దేవస్థానానికి శనివారం లడ్డు ప్రసాదం విక్రయం, దర్శనము టిక్కెట్లు విక్రయం ద్వారా రూ.1,60,965 మరియు నిత్యాన్నదాన ట్రస్ట్కు రూ.74,074 మొత్తం రూ.2,35,039 ఆదాయం వచ్చిందని ఆలయ సహాయ కమిషనర్ గ్రంధి మాధవి తెలిపారు.

స్వామి వారిని 3,459 మంది భక్తులు దర్శించుకుని 2571మంది అన్నప్రసాదం స్వీకరించారన్నారు ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకష్ణ, ధర్మ కర్తల మండలి సభ్యులు భక్తులకు కావలసిన ఏర్పాట్లు పర్యవేక్షించారని తెలియజేశారు.

ప్రజాస్వామ్య వ్యవస్థల బలోపేతానికి పిలుపు

ప్రజాశక్తి-అమలాపురం

రాబోవు ఎన్నికల్లో యువత ఓటింగ్ లో పాల్గొని ప్రధాన భూమిక పోషించి ప్రజాస్వామ్య వ్యవస్థలు బలోపేతానికి పాటుపడాలని కోనసీమ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వనము సోమశేఖరరావు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళా శాల వద్ద ఓటు వేద్దాం ప్రజాస్వా మ్యాన్ని బలోపేతం చేద్దాం అనే అంశంపై ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమానికి కోనసీమ జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భం గా ఆయన ప్రసంగిస్తూ గత చట్టసభలలో పట్టణ ప్రాంతాలలో ఓటింగ్ శాతం పెంచడానికి ర్యాలీలను కళాజాతాలను అన్ని జిల్లాల కేంద్రాలలో నిర్వహిస్తున్నామని అన్నారు. నిస్వార్ధపరులైన నిజాయితీగా ఉండే నాయకులను ప్రజాస్వామ్య బద్ధంగా ఎంపిక చేసుకోవాలన్నారు ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వా మ్యదేశంగా ఉన్న మన భారత దేశంలో అవినీతి రహిత, అభి వద్ధికి తోడ్పడే సుస్థిర పాలన అందించే ప్రభుత్వాలను ఎన్నుకో వాలని కోరారు. సమాజ హితాన్ని కోరే ఉత్తమ ప్రభుత్వాలను ఎన్నుకోవడం ద్వారా అభివృద్ధికి నాంది పలికాలన్నారు. ఆట పాటలతో ఓటర్లను జాగతు లను చేసే సాంస్కతిక కార్యక్ర మాలు నిర్వహించి విద్యార్థులను ఆలోచింప చేశారన్నారు. విద్యార్థులు కళారూ పాలను ఆస్వాదించి తప్పకుండా హక్కును వినియోగించు కుంటామని, ఓటింగ్ శాతాన్ని పెంచడానికి కషి చేస్తామని తెలిపారన్నారు. ఓటు విలువను తెలియ జేస్తూ, ప్రతివారు ఓటు హక్కును వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశామన్నారు. కార్యక్రమంలో, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో కళాశాల విద్యార్థుల ర్యాలీ

గొంతాలమ్మ సంబరానికి విరాళం

ప్రజాశక్తి-ఆలమూరు

జొన్నాడలో ఏప్రిల్ 11న ఆ గ్రామ ఎస్సి సంఘం ఆధ్వర్యంలో గొంతాలమ్మ సంబరం నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త, శ్రీమురళీకష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావును ఆహ్వానించేందుకు జొన్నాడ గ్రామ టిడిపి సీనియర్ నాయకులు గొడవర్తి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం వెళ్లారు. దీంతో పాపారావు గొంతాలమ్మ సంబరానికి రూ. 30 వేలు విరాళంగా ఆహ్వాన కమిటీకి అందజేశారు.

రూ.30వేలువిరాళం అందజేస్తున్న పాపారావు

పట్టణంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న సిఐ క్రిస్టోఫర్

పేదలకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-అమలాపురం

స్వామి వివేకానంద యోగా ఆశ్రమం అమలాపురం వారి ఆధ్వర్యంలో పేదలకు ప్రజాసేవ లక్ష్యంగా పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో అమలాపురం గ్రామ పెద్దల సహాయ సహకారాలతో శనివారం పేదలకు 500 దుప్పట్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమలాపురం అమలాపురం పట్టణ సిఐ క్రిష్టోఫర్, ఎస్ఐ చంటి విచ్చేసి వారి చేతుల మీదుగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ స్వామి వివేకానంద యోగా ఆశ్రమం వారు నిత్యం పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తున్న వీరు సేవలు అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో యోగా గురువు ఆయుర్వేదం ఫిజియోథెరపీ వైద్యుడు జిమ్ యోగా శ్రీనివాస్, స్వామి వివేకానంద యోగా ఆశ్రమ విద్యార్థులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



జల్లి పేటలో పర్యటించిన పిల్లి సూర్యప్రకాష్

ఎస్సి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కృషి

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలోని 9వ వార్డులో జల్లిపేటలో ఎస్సి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కృషి చేస్తానని నియోజకవర్గ వైసిపి ఇంచార్జి పిల్లి సూర్యప్రకాష్ హామీ ఇచ్చారు. పట్టణంలోని 9 వ వార్డు జల్లి పేటలోనూ, శాంతినగర్ లోనూ 'గడప..గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఆయన పాల్గొని స్థానిక ప్రజల సమస్యల మీద చర్చించి పరిష్కారం అయ్యే విధంగా అధికారులతో మాట్లాడారు. అనంతరం శాంతినగర్ లో ఎంపీ నిధులతో నూతనంగా డ్రయిన్ నిర్మాణానికి శంకుస్థాపన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కోటి కనకదుర్గారావు, శ్రీ కన్య, మున్సిపల్ ఛైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, పట్టణ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, వైస్ ఛైర్ పర్సన్ చింతపల్లి నాగేశ్వరరావు, జుత్తుక గుడంబాష , టేకు మోడీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

ఆ నష్టాన్ని ఎన్నికలయ్యాక రెండు రెట్లు పెంచి పూడుస్తామయ్యా..!!

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి

వృద్ధులు వికలాంగుల కోసం హోమ్ ఓటింగ్

ప్రజాశక్తి-మండపేట

వృద్ధులు, వికలాంగ ఓటర్ల కోసం ప్రభుత్వం హోమ్ ఓటింగ్ విధానాన్ని తీసుకువచ్చిందని మండపేట నియోజకవర్గ ఎన్నికల అధికారి డివిఎస్.ఎల్లారావు అన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండపేట, కపిలేశ్వరపురం, రాయవరం మండలాల వారీగా నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తహశీల్దార్ సురేష్ కుమార్తో కలిసి ఆయన మాట్లాడుతూ 86 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగుల కోసం ప్రభుత్వం హోమ్ ఓటింగ్ను తీసుకువచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో అయిదు రోజులు ముందే వారి ఇంటి వద్దనే ఉండి ఓటు హక్కును వినియోగించుకోవచ్చునన్నారు. అయితే నిబంధనల ప్రకారం వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్ లోనే ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉంటుందన్నారు. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించి పిఒలకు శిక్షణ అందించామన్నారు. ఎన్నికలు పది రోజుల ముందే వాటర్ లకు ఓటర్ స్లిప్పులు తామే పంపిణీ చేస్తామన్నారు. నియోజవర్గంలోని మండపేట పట్టణం, రాయవరం, కపిలేశ్వరపురం, మండపేట మండలాల్లో 223 పోలింగ్ కేంద్రాలు ఉండగా ప్రస్తుతం 21 76 45 మంది ఓటర్లు ఉన్నారన్నారు.

అంగర పిహెచ్సిలో గర్భిణులకు పలు రకాల పండ్లు, బ్రెడ్స్ పంపిణీ

70 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్యాధికారి డాక్టర్ పిఎన్ఎస్ డి.రత్నకుమారి ఆధ్వర్యంలో 70 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో హైరిస్క్ గర్భిణులను 12 మందిని గుర్తించి ప్రత్యేక వైద్య సేవలు, లేబరేటరీ పరీక్షలు జరిపి వారికి మందులను అందజేశారు. ఆమె మాట్లాడుతూ గర్భిణులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం గర్భిణుల ఆరోగ్యం పట్ల పాటించవలసిన నియమాలు, జాగ్రత్తలు, తీసుకోవలసిన పౌష్టికాహారం, ఆసుపత్రిలో ప్రసవాల ప్రాముఖ్యత, ప్రభుత్వం ద్వారా కలిగే ప్రయోజనాలను హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, ఎంపిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు వివరించారు. వైద్య పరీక్షలకు హాజరైన గర్భిణీలకు కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన ఎంపిటిసి సభ్యుడు శీలం భాస్కరరావు ఏర్పాటు చేసిన పలు రకాల పండ్లు, బ్రెడ్స్ , బిస్కెట్, అందజేశారు. కార్యక్రమంలో హెచ్వి టి.మేరీ మణి, ఎఎన్ఎంలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.

పల్లంకుర్రులో 'దాట్ల' ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కాట్రేనికోన

పల్లంకుర్రు గ్రామంలోని రామాలయం పేటలో శనివారం అమలాపురం పార్లమెంటరీ నియో జకవర్గ ఇంచార్జ్ గంటి హరీష్ మాధూర్ బాలయోగితో కలిసి ముమ్మిడివరం టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ఇంటింటా తిరిగి రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్ధించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పల్లంకుర్రులో సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వైసిపి పాలనలో అభివృద్ధి శూన్య మన్నారు. జైభీమ్ నగర్ లో వెంట్రు సుధీర్ ఆధ్వర్యంలో సుమారు 30 మంది టిడిపిలో చేరారు. టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న దాట్ల సుబ్బరాజు

యాత్రికులకు అన్నదానం

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలోని 20వ వార్డు వైఎస్ఆర్ కాలనీలో వరాల సత్తెమ్మ అమ్మవారిని ఛైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో రాణి పాల్గొని భక్తులకు భోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో కాలనీ కార్యకర్తలు పాలంగి కమల, యాదగని చంటి, గాజుల శ్రీను, పసుపులేటి వెంకటరమణ, గండి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

సచివాలయ ఉద్యోగికి గాయాలు

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని పనసపాడు గ్రామ సచివాలయం విద్యుత్ ఉద్యోగి రాజు విద్యుత్ షాక్‌తో తీవ్ర గాయాలయ్యాయి. మండల పరిధిలోని వికె.రాయపురం గ్రామ సమీపాన 11కెవి వైరు, ఇతర మరమ్మతుల పనుల్లో నిమగ్నమై ఉండగా విద్యుత్ షాకుకు ఆయన గురయ్యారు. విద్యుత్ విధి నిర్వహణలో ఫోన్ మాట్లాడుతూ అలసత్వం వహించడం వల్లే ఈ ప్రమాదం సంభవించిందని ట్రాన్స్‌కో అధికారులు వెల్లడించారు. దీనిపై రాజు బంధువులు ట్రాన్స్‌కో అధికారుల తప్పిదం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు. ప్రమాదానికి గురియైన రాజును చికిత్స నిమిత్తం మాధవపట్నంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. సూర్య గ్లోబల్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

అగ్నిప్రమాదంలో కాలిపోయిన వస్తువులు

గ్యాస్ లీకైన ప్రమాదంలో గృహిణికి గాయాలు

ప్రజాశక్తి - మండపేట

ఒక ఇంట్లో గ్యాస్ లీక్ కావడంతో గహిణికి గాయాలయ్యాయి. స్థానికులు, అగ్నిమాపక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక రైతు బజార్ ఎదురుగా ఉన్న వీధిలో కొత్తల అప్పారావు భార్య కృష్ణవేణితో కలిసి నివసిస్తున్నారు. శనివారం ఉదయం వంట చేసేందుకు కృష్ణవేణి గ్యాస్ స్టవ్ వెలిగిస్తుండగా ఒక్కసారిగా మంటలు వచ్చాయి. దీంతో ఆమె కేకలు పెట్టింది. చుట్టుపక్కల వారు ఇది గమనించి అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. మండపేట అగ్నిమాపక అధికారి హనుమంతరావు, సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ.రెండు లక్షల ఆస్తి నష్టంతో పాటు గృహిణి స్వల్పంగా గాయపడిందని అగ్నిమాపక అధికారి తెలిపారు.

పలు గ్రామాల్లో పోలీసుల కవాతు

ప్రజాశక్తి - కరప

మండలంలోని గొర్రిపూడి, కరప, అరట్లకట్ల గ్రామాల్లో సిఐ కె.శ్రీనివాస్, ఎస్ఐ రామకృష్ణ సారథ్యంలో కేంద్ర సాయుధ బలగాలు శనివారం కవాతు నిర్వహించాయి. అయితే అరట్లకట్ట గ్రామ సర్పంచ్, గ్రామ వైసిపి నాయకుడు ఓవరాక్షన్ చేస్తూ కవాతులో హంగామా చేయడం చర్చానీయాంశంగా మారింది. శాంతిభద్రతల కోసం ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు ధైర్యాన్ని కల్పించేందుకు నిర్వహించే పోలీసు కవాతులో వైసిపి నాయకుడు అగ్రభాగన ఉండి హంగామా చేయడం ఏమిటని స్థానికులు చర్చించుకున్నారు. పోలీసుల కవాతులో వైసిపి నాయకుడి పాల్గొనేందుకు పోలీసులు ఎలా అనుమతి ఇచ్చారనే అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ సిఐ మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు కేంద్ర పోలీస్ బలగాలు భద్రత, భరోసా ఉంటుందని తెలియజేసేందుకు ఈ కవాతు నిర్వహించడం జరిగిందన్నారు.

మూడు వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి - సామర్లకోట

మహాశివరాత్రి రథోత్సవం సందర్భంగా శనివారం రాత్రి రథం షెడ్ సెంటర్ వద్ద గోలి వారి వీధిలో 3000 మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిర్వాహకులు ఆలోక్ జైన్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో గొలివారి వీధి, రథంషెడ్ సెంటర్లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలోక్ జైన్, ఆగ్ర నరేంద్ర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రక్కిలంకలో మేం సిద్ధం..

ప్రజాశక్తి-తాళ్లపూడి

మండలంలోని ప్రక్కిలంక గ్రామంలో బూత్ లెవెల్ కమిటీ నాయకులు శనివారం మేం సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ప్రక్కిలంక, పైడిమెట్ట గ్రామాల్లో వైసిపి పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, యాళ్ల బాబూరావు, కొల్లి దుర్గారావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాల ప్రారంభం

ప్రజాశక్తి - సీతానగర

చినకొండేపూడి, ముగ్గళ్లలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాలను పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ నేతుల రాజు ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఎంపిపి గుర్రాల జోత్స్న, చినకొండేపూడి సర్పంచ్ పాల్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముగ్గళ్లలో ఈ కార్యక్రమంలో ముదునూరి రాజు, కూచిపూడి బాబ్జి, రుద్రం వీరేంద్ర, ఎంపిహెచ్ఇఒ రాయుడు, ఎంపిహెచ్ఎస్ కె.సుధాకర్ పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహారాణి కళాశాల ఎన్ఎస్ఎస్ యూని ట్- 5 ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని రాజీవ్, ఎన్‌టిఆర్ కాలనీల్లో గత 7 రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరం శనివారంతో ముగిసిం ది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభలో ఎంఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.వీరయ్య చౌదరి, పాఠశాల హెచ్ఎం రమాదేవి మాట్లాడారు. వారం రోజులపాటు ఈ రెండు కాలనీలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేసిన సేవలు అభినందనీయమని అన్నారు. వాలంటీర్లు పర్యావరణ పరిరక్షణ కోసం పచ్చదనం - పరిశుభ్రత, వనం-మనం కార్యక్రమాలు, పరిసరాల పరిశుభ్రత పై నిర్వహించిన స్వచ్ఛతే సేవ కార్యక్రమాలు, ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు ఈ ఎన్ఎస్ఎస్ పిఒ మేడిశెట్టి తాతాజీ ముగింపు సభకు అధ్యక్షత వహించారు.

జిల్లాలో మారుతున్న సమీకరణం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో అధికార వైసిపి, విపక్ష టిడిపి, జనసేన పార్టీల నేతలు సమీకరణాలు ముమ్మరం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఖరారు చేసిన విషయం విదితమే. మరికొన్ని నియోజకవర్గాల్లో ఆశావహులు అధినేతల ప్రకటన కోసం ఎదురు చూస్తున్నారు. సాధారణంగా ఎన్నికల కోడ్ విడుదలైన అనంతరం ప్రచారాలు, అభ్యర్థుల తాయిలాలు, హామీలు గుప్పించడం పరిపాటి. అయితే తాజా ఎన్నికల్లో పూర్తి భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికల కోడ్‌కు ముందే ప్రచార జోరు ఊపందుకుంది. గ్రామాలతో మొదలై నియోజకవర్గ కేంద్రాల వరకూ అధికార, విపక్ష నేతలు ప్రచారాస్త్రాలకు పదును పెట్టారు. ఒక వైపు హోర్డింగ్‌లు, మరోవైపు మైక్ ప్రచారాలు జోరందుకున్నాయి. అభ్యర్థులు తాజాగా మరో అడుగు ముందుకు వేసి కుల, మత సమీకరణలు ప్రారంభించారు. గడిచిన వారం రోజులుగా కులాల వారీగా సమావేశాలు జోరందుకున్నాయి. కుల, మత ప్రాతిపదికన ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకూడదని అత్యున్నత న్యాయ స్థానం స్పష్టం చేసిన విషయం విదితమే. అయితే తాజా పరిణామాలపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

అధికారులు సిద్ధం

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు అధికార యంత్రాంగం రంగం సిద్ధం చేసింది. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఇప్పటికే ఓటర్ల జాబితాను ప్రకటించిడం, అభ్యంతరాలను స్వీకరించడం వంటి కీలక కార్యక్రమాలు నిర్వహించిన విషయం విదితమే. మరో వైపు కొత్త ఓట్లు నమోదుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి యువతను ఓటర్లుగా చేర్పుతున్నారు. రిటర్నింగ్ అధికారుల కేటాయింపు ప్రక్రియ పూర్తయ్యింది. అధికార ప్రతిపక్ష పార్టీలతో ఉన్నతాధికారులు సమావేశాలు నిర్వహించడంతో పాటు రాబోయే ఎన్నికల విధులతో ప్రత్యక్ష సంబంధం ఉన్న పలువురు అధికారులు, ఉద్యోగుల బదిలీలు జరిగాయి. ఎన్నికల కేంద్రాలపైనా స్పష్టత వచ్చింది. ఓటింగ్ నిర్వహణకు బ్యాలెట్ యూనిట్లు (బియు), ఓటర్ వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రయల్ కంట్రోల్ యూనిట్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం పంపింది. రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షములో వివి పాట్స్‌ను తనిఖీలు చేసి స్ట్రాంగ్ రూమ్ గొడౌన్ డిపాజిట్ చేశారు. ఇప్పటికే ఫస్ట్‌లెవల్ కమిటీ (ఎఫ్ఎల్‌సి) పరిశీలన ప్రక్రియను సైతం పూర్తి చేశారు. అత్యంత కీలకమైన వివి.ప్యాట్‌లను లాలా చెరువులోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. సిసి కెమెరా, 24 గంటల పర్యవేక్షణతోకట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.

మార్చిలోనే మంటలు

జిల్లాలో మంటలు మొదలయ్యాయి. దీంతో ఉమ్మదీత, ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. వారం రోజులుగా ఉష్ణోగ్రతలు క్రమ క్రమంగా పెరుగుతున్నాయి. భానుడి ధాటికి ఉదయం 9 గంటల నుంచి ఎండ తీవ్రత అధికమవుతోంది. ప్రయాణికులు దాహార్తిని తీర్చుకునేందుకు కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీలు ఇప్పటి వరకూ ఎటువంటి ప్రయత్నాలు చేయకపోవటం విమర్శలకు దారి తీస్తోంది. మరోవైపు విద్యుత్ కోతలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. విద్యుత్ వినియోగం జిల్లాలో 21 మిలియన్ యూనిట్లకు చేరడంతో అప్రకటిత విద్యుత్ కోతలు అనివార్యంగా మారాయి. జిల్లాలో సర్వీసు సంబంధిత సమస్యల పేరుతో అధికారులు మరమ్మతులు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో విద్యుత్ అంతరాయం ఏర్పడటతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

కొత్తపేట ప్రభుత్వ ఆస్పత్రి వద్ద అసంపూర్తి భవనాన్ని పరిశీలిస్తున్న టిడిపి నేతలు

అసంపూర్తి భవనానికి ప్రారంభ ఏర్పాట్లు హాస్యాస్పదం

ప్రజాశక్తి -కొత్తపేట

కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో రూ.39 లక్షల ఒఎన్‌జిసి నిధులతో చేపట్టిన డయాలసిస్ కేంద్రం భవనం నిర్మాణం పూర్తి కాకుండానే ఆదివారం ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి ప్రారంభోత్సవం జరప తలపెట్టడం హాస్యాస్పదంగా ఉందని మండల టిడిపి అధ్యక్షుడు కంఠం శెట్టి శ్రీనివాసరావు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి, గ్రామ సర్పంచ్ బూసి జయలక్ష్మి, భాస్కర్ రావు అన్నారు. ఎన్నికల అనంతరం ఓటమి భయం వెంటాడుతుందా అని పిస్తోందని కొత్తపేట టిడిపి నాయకులు విమర్శించారు. భవన నిర్మాణం పూర్తి అయిన అనంతరం ప్రారంభోత్సవాలు చేపట్టాలని డిమాండ్‌చేశారు. శ్రీనివాసరావు, ముత్యాల బాబ్జి ఆధ్వర్యంలో టిడిపి నేతలు అసంపూర్తి భవనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా టిడిపి కార్యదర్శి ఎల్లమెల్లి జగన్‌మోహన్, కొత్తపేట నియోజకవర్గం టిడిపి బిసి సెల్ కన్వీనర్ రెడ్డి తాతాజీ, పార్లమెంట్ గౌడ సంఘం కన్వీనర్ మిద్దె ఆదినారాయణ, నియోజకవర్గం ఎస్‌సి సెల్ .అధ్యక్షుడు పల్లి ఏసు, పంచాయతీ సభ్యులు లంక సుబ్రహ్మణ్యం, s తదితరులు పాల్గొన్నారు

పలు గ్రామాల్లో గడప..గడపకూ వైసిపి

ప్రజాశక్తి -కాట్రేనికోన

కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి శ్రేణులు

మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో గడప..గడపకూ వైసిపి కార్యక్రమాన్ని మండల స్థాయి నాయకులు నిర్వహించారు. శనివారం చెయ్యేరు గ్రామపంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రానున్న ఎన్నికల్లో వైసిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మంతెన మామ రాజు, నడింపల్లి సూరిబాబు , మూడు దొడ్డి రామారావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

బాలికల గురుకుల పాఠశాల్లో ఆగంతకురాలు హల్ చల్

ప్రజాశక్తి -ముమ్మిడివరం

మండలంలోనిఅంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం ఒక యువతి ఉదయం 6 గంటల సమయంలో హాస్టల్ లోకి ప్రవేశించి విద్యార్థినిల గదులన్నీ తిరుగుతూ హల్‌చల్ చేసింది. దీంతో అప్రమత్తమైన ప్రిన్సిపల్ మరియు సిబ్బంది ఆగంతుకురాలిని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు ఆగంతుకురాలిని స్టేషన్‌కు తరలించి విచారించగా తనది ఖమ్మం అని, తన కుమారుడికి ఆరోగ్యం బాగోలేదంటూ వైద్య ఖర్చుల నిమిత్తం జోలే పట్టి డబ్బులు సేకరిస్తూ సెక్యూరిటీ అనుమతితో హాస్టల్‌లో ప్రవేశించానని తెలిపినట్లు సమాచారం.

అయితే ఇదే పాఠశాల్లో ఇటీవల ఒక ఆగంతకుడు విద్యార్థినుల హాస్టల్ గదిలో చొరబడినట్లు సిసి ఫుటేజ్ లో గుర్తించినప్పటికి, అప్పట్లో ఆగంతుకున్ని పట్టుకోవడం పోలీసులకు సవాల్ గా మారింది. ప్రస్తుతం, గతంలో జరిగిన ఘటనలకు సెక్యూరిటీ వైఫల్యమేనని పోలీసులు తేల్చినప్పటికీ సంబంధిత సిబ్బందిపై ప్రిన్సిపల్ కానీ, డిసిఒ కానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనక రాజకీయ హస్తం ఉందని విద్యార్థినిల తల్లిదండ్రుల నుంచి తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే పాఠశాల్లో విద్యార్థినులు చూసేందుకు వచ్చే తల్లిదండ్రులకు పిల్లలను చూడాలంటే ఆంక్షలు విధించే సెక్యూరిటీ సిబ్బంది ఆగంతుకురాలిని హాస్టల్‌కు ఏ విధంగా అనుమతించారో నన్నఅనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై విద్యార్థి సంఘాల, ప్రజా సంఘాల నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ, నేడు జరిగిన ఘటనలకు బాధ్యులైన సెక్యూరిటీని, సెక్యూరిటీ, సూపర్ వైజర్‌లను విచారించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి -మండపేట

ఏడిద గ్రామంలో రథోత్సవం కార్యక్రమం సందర్భంగా ఆదివారము ఉదయం 1 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఏడిద, మండపేట టౌన్, ఆలమూరు, తాపేశ్వరం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని విద్యుత్ శాఖ రామచంద్రపురం ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వై.విజయనంద్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

వైపిపితో బిసిలకు అధికారం : ఆర్.కృష్ణయ్య

ప్రజాశక్తి-చాగల్లు

బిసి వర్గాల రాజకీయ, ఆర్థిక అభివృదిద ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నెరవేరిందని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. శనివారం చాగల్లు శ్రీకృష్ణ దేవరాయ కళ్యణ మండపంలో నిర్వహించిన బిసి సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో ఎంఎల్‌సి కౌరు శ్రీనివాసరావు, డాక్టరు గూడూరి శ్రీనివాసరావు, డాక్టర్ అనసూరి పద్మలత, పిల్లి నిర్మల, ఎంపిపి మట్టా వీరాస్వామి, సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, వైసిపి మండల అధ్యక్షుడు చెల్లెంకుల మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని గొల్లలగుంట గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ అండగా నిలిచారు. ఈ నెల 7న జరిగిన ప్రమాదంలో గ్రామానికి చెందిన ఏదూరి అప్పారావు ఇళ్లు దహనం అయ్యింది. ఈ సమాచారాన్ని తెలుసుకున్న ఆయన శనివారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి తక్షణం అవసరమైన బియ్యం, నిత్యావసర వస్తువులు, బట్టలు అందించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ పేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు, పక్కా గృహాన్ని ప్రభుత్వమే నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విఎస్.అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కుంచే తాతాజీ, పాలచర్ల సత్యనారాయణ, పాల్గొన్నారు.

పంటలకు సాగునీరు అందించాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలో పలు ప్రాంతాల్లో సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని వెంటనే సాగునీరు అందించి పంటలను కాపాడాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని చొల్లంగి గ్రామంలో వ్యవసాయ పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ మండలంలో చొల్లంగి, చొల్లంగిపేట, జి. వేమవరం, పి.మల్లవరం, పోలేకుర్రు, జార్జిపేట, నీలపల్లి గ్రామాల్లో ప్రతి ఏడాది నీటి ఎద్దడి ఏర్పడుతుందన్నారు. ఈ సమస్య పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పరిస్థితి మారడం లేదన్నారు. చొల్లంగి గ్రామంలో మెయిన్ రోడ్డు తూర్పు భాగంలో 200 ఎకరాల్లో రైతులు విత్తనాలు వేశారని అన్నారు. విత్తనం వేసిన దశలోనూ నీటిని అందించలేని స్థితిలో నీటిపారుదల శాఖ అధికారులు ఉన్నారని అన్నారు. ప్రస్తుతం ఆ పొలాలు బీటలు తీస్తున్నాయని, తక్షణమే సాగునీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇరిగేషన్ జెఇతో మాట్లాడి సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే ఎకరానికి రూ.25వేలు పెట్టుబడి పెట్టారని, రైతులు నష్టపోకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ పర్యటనలో శ్రీపాదం సత్యనారాయణ తదితర రైతులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-రాజా మహేంద్రవరం రూరల్

సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును శనివారం పచ్చదనం, సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ బాధితునికి అందజేశారు. రూరల్ మండలం రాయుడుపాకలు గ్రామానికి చెందిన బొర్రా శివ బ్రెయిన్‌లో నరాలు చచ్చుబడి పోయి ఆరోగ్యం క్షీణించింది. నెల రోజుల నుంచి ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో ఈ విషయాన్ని నాగేశ్వర్‌కు వైసిపి నాయకులు తెలిపారు. ఆయన చొరవ తీసుకుని సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి సాయం మంజూరు చేయించారు. ఆ కుటుంబానికి రూ.2.30 లక్షల చెక్కున అందించారు. పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల వెన్నంటి ఉంటుందని నాగేశ్వర్ తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రతి పేద వాడినీ ఆదుకోవడానికి ఆరోగ్యశ్రీ పథకం వర్తించని జబ్బులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద పేద ప్రజలకు ఆర్థిక సహాయం అందిస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు. పేద ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ.25 లక్షలకు పెంపు చేసి ఖరీదైన కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తున్నామని చందన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నల్లవెల్లి సుబ్బారావు, నల్లవెల్లి శ్రీను, అల్లాడి. వీర గణేష్, అల్లాడి శివరామకృష్ణ, సుంకర రాయుడు, చప్పిడి. వీర్రాజు, సుంకర నరేష్ బాబు, వాకపల్లి సుదర్శన్ పాల్గొన్నారు.

14న రైతులు 'చలో ఢిల్లీ' జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల 14న నిర్వహిస్తున్న రైతులు చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. స్థానిక కచేరి పేటలో సిఐటియు జిల్లా కార్యాలయంలో శనివారం ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు అధ్యక్షతన చలో ఢిల్లీ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పారెడ్డి, కౌలురైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లు రాజబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పప్పు ఆదినారాయణ మాట్లాడారు. పరిశ్రమల్లో తయారయ్యే సరుకులకు ఎంఆర్‌పి ఎలా అయితే ఉంటుందో రైతులు పండించే పంటలకు మద్దతు ధర కచ్చితంగా చెల్లించేలా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగం ఉద్యమం, రైతుల కష్టా లపై బిజెపి పరివారం అవహేళనచేస్తూ సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాన్ని సాగిస్తున్నాయని అన్నారు. సమావేశంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-కడియం

అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని వేమగిరిగట్టు, జక్కంపూడి నగర్ ప్రాంతాల్లో శనివారం మంత్రి వేణు స్థానిక నాయకులు, అధికారులతో కలిసి రూ.87.44 లక్షలతో చేపట్టి పూర్తి చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడారు. గట్టు ప్రాంతంలో రూ.24 లక్షలతో నిర్మించిన రెండు నూతన అంగన్వాడీ భవనాలు, సుమారు రూ.40.5 లక్షలతో చేపట్టిన తాగునీరు పైపులైన్, కుళాయిలను ప్రారంభించారు. అనంతరం జక్కంపూడి నగర్‌లో సుమారు రూ.30 లక్షలతో నిర్మించిన నూతన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గిరజాల బాబు, వై.స్టాలిన్, ఎంపిడిఒ రాజ్ మనోజ్, పంచాయతీరాజ్ ఎఇ త్రిమూర్తులు, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ శ్రీనివాస్ పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం

ప్రజాశక్తి - కరప

మండలంలోని ఉప్పలంకలో గ్రామ సర్పంచ్ బొమ్మిడి నయోమి సతీష్ అధ్యక్షతన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు పాల్గొని లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం నడకుదురు గ్రామంలో నూతనంగా నిర్మించిన పశు వైద్యశాల భవనాన్ని ప్రారంభించారు. కరపలోని రామకంచిరాజు నగర్‌లో నిర్మించిన తోలుబొమ్మలాట కళాకారుల సంఘం సంక్షేమ భవనాన్ని ఆయన ప్రారంభించారు. నడకుదురు సర్పంచ్ దేగల లలిత కుమారి, కరప సర్పంచ్ ఆశాజ్యోతి, ఎంపిపి శ్రీలక్ష్మి, జడ్‌పిటిసి సభ్యులు వై సుబ్బారావు, ఎంపిటిసి సభ్యులు భీమన్న, నాయకులు మద్దూరి గంగ భవాని, సాదే విజయలక్ష్మి, నక్క సత్తిబాబు పాల్గొన్నారు.

మహిళా చైతన్యంతో సామాజిక వికాసం

ప్రజాశక్తి - పెద్దాపురం, తాళ్లరేవు

మహిళా చైతన్యం ద్వారానే సమాజం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతుందని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ జి.ఉష అన్నారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలతో నిర్వహించిన మహిళా దినోత్సవ సభకు ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. మహిళలు నూరు శాతం చదువుకుని ఉన్నత విద్యావంతులుగా మారి ఉపాధి రంగంలో ప్రవేశిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతుందన్నారు. సభలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. అలాగే తాళ్లరేవులో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు పి.ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఈశ్వరీ బాయి, నిర్మల, వెంకటరమణ, చంద్రావతి, కళావతి, ఉషారాణి, శ్రీదేవి మహిళా దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-చాగల్లు

విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశం శనివారం అంబేద్కర్ రీడింగ్ భవనంలో సంఘం అధ్యక్షులు కోడి నాగేశ్వరరావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. దేగల నాగేశ్వరరావు, గంగాధరం, వెంకటరత్నం, కెఎస్ఎన్.మూర్తి పాల్గొన్నారు.

పేరు మార్పు

నా యొక్క పాత పేరు **శింగంశెట్టి వెంకయ్యమ్మ,** భర్త: శింగంశెట్టి పట్టాభిరామయ్య, నేను డోరు నెం. 65-2-6/4, సాయి హసిత అపార్టుమెంట్స్, నరసన్న నగర్, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ జిల్లా నందు నివసించుచున్నాను. ఇకమీదట నా పేరు **శింగంశెట్టి రత్నకుమారి,** భర్త: శింగంశెట్టి పట్టాభిరామయ్య, డోరు నెం. 65-2-6/4, సాయి హసిత అపార్టుమెంట్స్, నరసన్న నగర్, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ జిల్లా అని యావన్మందికి ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

కాకినాడ, 08-03-2024

శింగంశెట్టి వెంకయ్యమ్మ

యానాం వార్తలు

అసెంబ్లీ ఎన్నికల ఇన్‌ఛార్జిగా సత్తిబాబు

ప్రజాశక్తి - యానాం

సత్తిబాబును సత్కరిస్తున్న అభిమానులు

కాంగ్రెస్ పార్టీ యానాం నియోజకవర్గ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా మల్లాడి సత్యనారాయణ(సత్తిబాబు)ను నియమిస్తూ ఆ పార్టీ అధిష్టానం శనివారం ఉత్తర్వు లు జారీ చేసింది. ఈ మేరకు ఫెర్రీ రోడ్డులో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో అభిమానులు మల్లాడి సత్తిబాబును సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధాని దినేష్, ఎన్నికల ఇన్‌ఛార్జ్ మల్లాడి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తా మని అన్నారు. ఈ కార్యక్రమంలో దున్నా చక్రవర్తి, లంక బంగారం, మున్నా, చౌదరి, అంజయ్య, శ్రీను, గణేష్, చంటి, ప్రసాద్, బాబి పాల్గొన్నారు.

11న నీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యానాం

యానాం ప్రజా పనుల శాఖ ద్వారా టౌన్ వాటర్ వర్క్స్ వద్ద నిర్వహణ పనులు జరుగుతున్న కారణంగా ఈనెల 11న మెట్టకూరు, గోపాల్ నగర్, అంబేద్కర్ నగర్, కురసం పేట, ఫ్రాన్స్ తిప్ప గ్రామాల్లో సాయంత్రం పూట మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎఇ కాళ్ల నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు సహకరించి ముందుగానే నీటిని నిలువ చేసుకోవాలని ఆయన కోరారు.

రీజెన్సీ విద్యార్థినులకు చిత్రకళ పురస్కారాలు

ప్రజాశక్తి - యానాం

చిత్ర బ్రహ్మ బాపు 90వ జయంతి సందర్భంగా కళానిలయం ఆధ్వర్యంలో బాపు చిత్రకళా వేడుకలు హైదరాబాదులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రీజెన్సీ పబ్లిక్ స్కూల్‌లో చదువుతున్న 16 మంది విద్యార్థినులకు చిత్రకళా పురస్కారాలు లభించాయని హెచ్ఎం టివిఎస్ఎస్‌వి.ప్రసాద రావు శనివారం తెలిపారు. త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో సినీ నటుడు హరీష్ చేతుల మీదుగా బాపు చిత్రకళ పురస్కారం, జై ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌ను అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను, పాఠశాల చిత్రకళ ఉపాధ్యాయురాలు పెన్మత్స ప్రశాంతి లను ఆయన అభినందించారు.

ఉత్సవాలకు ఆభరణాలతో అలంకరించాలి

ప్రజాశక్తి - యానాం

ఈ నెల 11 నుంచి ప్రారంభం అయ్యే వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాల్లో స్వామికి ఆభరణాలతో అలంకరించాలని ఉత్సవ నిర్వాహకులు పరిపాలనాధికారి మునిస్వామిని కోరారు. ఆర్ఇఒ ఛాంబర్‌లో శనివారం ఆయనతో నిర్వాహకులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది కల్యాణ ఉత్సవాలకు స్వామికి ఆభరణాలు అలంకరించలేదని, ఈ ఏడాదైనా ఆభరణాలతో అలంకరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు నల్లం సురేష్, బెజవాడ నిరంజన్, నక్కల సుబ్బన్న, పులవర్తి శీను, పండు సిద్ధార్థకుమార్, చిక్కాల నరసింహమూర్తి, సబ్బతి లోకేష్, లక్ష్మీ బాయ్ పాల్గొన్నారు.

11 నుంచి మీసాల వెంకన్న కళ్యాణోత్సవాలు

ప్రజాశక్తి - యానాం

మీసాల వెంకన్న కళ్యాణోత్సవాలను ఈ నెల 11 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఖండవల్లి రామకృష్ణ తెలిపారు. స్థానికంగా శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ కళ్యాణోత్సవం సందర్భంగా ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ దంపతులు స్వామికి సువర్ణ మంగళసూత్రం, ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారన్నారు. పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు దంపతులు యజ్ఞోపవీతం, తలంబ్రాలు సమర్పిస్తారన్నారు. పుదుచ్చేరి ప్రభుత్వం తరపున పరిపాలనాధికారి మునిస్వామి దంపతులు స్వామికి పట్టు పీతాంబరాలు సమర్పిస్తారని తెలిపారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 395/2023

Between:
UCO Bank, rep. by its Branch Manager, Rajamahendravaram Branch, Rajamahendravaram.
...Plaintiff

AND

D-1: Yedla Shyam Kumar, S/o. Srinivasa Rao, Hindu, aged 32 years, R/o. D.No. 44-13-95, Ramalayam Street, Annapurnamma peta, Rajahmundry, E.G.Dist.,
D-2: Kota Chandra Sekhar, S/o. K.Lakshmana Rao, Hindu, aged 35 years, R/o. Sri Nilayam Apartments, Rajahmundry, E.G.Dist.,
...1, 2 Defendants

పై నెంబరు దావాలో 1, 2 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 20-3-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

డి.వి.కె.రమేష్
డి.వాణి రమేష్
రాజమండ్రి 10-3-2024 అడ్వకేట్స్, రాజమండ్రి

In the Court of the IVth Additional Junior Civil Judge at Kakinada

O.S. No. 244/2020

Between:
Tadi Veera Venkata Satyanarayana ***...Plaintiff***

AND

Tadi Suryanarayana (died) and Others ***...Defendants***

To:
3rd Defendant:
Tadi Suryanarayana alias Suribabu, S/o. (late) Suryanarayana, aged 40 years, Thota Thrimurthulu Colony, Thota peta, Draksharamam.

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు సమన్లు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుడగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 27-3-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఎం.జవహర్ అలీ
అడ్వకేట్, డోర్ నెం.25-6-11,
గంజాం వారి వీధి, కాకినాడ
సెల్: 9848307906

IN THE HONOURABLE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM XIII ADDITIONAL METROPOLITAN MAGISTRATE, AT ANAKAPALLE

O.S. No 71/2023

Between:
1. Jonnarapu Rajeswari
2. Jonnarapu Sravani
3. Jonnarapu Divya
4. Jonnarapu Vanitha ... Plaintiffs

And:
Sivakota Ashirvadam
... Defendant

NOTICE

To:
Sivakota Ashirvadam,
S/o Peda Appa Rao, D.No 9-171,
Kothapeta Village Gollapudi,
East Godavari District.

Please take notice that the above suit, which is filed against you for grant of permanent injunction, stands posted to **28-03-2024** for your appearance. If you have any objection you may attend either personally or through an advocate before the above said Court at **10.30 A.M. on 28-03-2024** failing which the matter will be decided exparte in your absence.

(By order of the Court)

KANDREGULA LEELA HARI PRASAD,
Advocate, Gajuwaka,
Visakhapatnam-26,
Visakhapatnam, Cell: 81432 72790
Dt: 09-03-2024

In the Court of the Principal Junior Civil Judge at Kakinada

I.A. No. 204/2023 in O.S. No. 157/2023

Between:
State Bank of India, Retail Assets, Small & Medium Enterprises Center, Kakinada, Rep. by its Authorized Signatory, Visamsetty Rajasekhar.
...Petitioner/ Plaintiff

AND

Sodabathula Sai Kumar and Others
...Respondents/ Defendants

To:
Respondents/ Defendants:
1) Sodabathula Sai Kumar, S/o. Sodabathula Sesha Giri, aged 26 years, Student, R/o. Door No. 3-18A-7/1A, Ayodya Nagar, Kakinada.
2) Sodabathula Seshagiri, S/o. Venkatarao, aged 45 years, Business, R/o. Door No. 3-18A-7/1A, Ayodya Nagar, Kakinada.

పై నెంబరు దావా మరియు పిటిషన్‌లో 1వ మరియు 2వ ప్రతివాదులు/ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు మరియు I.A. No. 204/2023 నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 19-04-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై దావా మరియు పిటిషను మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.S.V.LAKSHMAJI RAO
Advocate, Kakinada
Cell: 9866211196